క్లుప్తంగా

మహాసభలను జయప్రదం చేయాలి



సిరికొండ: ఖమ్మంలో మార్చిలో నిర్వహించే మూడు విప్లవ పార్టీల ఐక్యత మహా సభలను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కమిటీ సభ్యుడు పిట్ల రామకృష్ణ కోరారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆదివారం ఆయన మహా సభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం విప్లవ పార్టీలు చీలి పోతున్న తరుణంలో దేశంలోని మూడు విప్లవ పార్టీలు రెండు సంవత్సరాల నుంచి చర్చలు జరుపుతూ విలీనానికి పూనుకున్నాయన్నారు. నారాగౌడ్, సాయారెడ్డి, లింబాద్రి, అనీస్, దామోదర్, కిషోర్, ఎర్రన్న, బాల్‌రెడ్డి, సురేం ధర్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ కాలగణనం శాస్త్రీయమైనది



నిజామాబాద్ సిటీ: వేల సంవత్సరాల క్రితం యుగాలను సైతం లెక్కించగలిగే భారతీయ కాలగణనం శాస్త్రీయమైనదని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ ప్రచారక్ శివకుమార్ అన్నారు. నగరంలోని కోటగల్లి, గాజుల్‌పేట్‌లో ఆదివారం ఆర్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. 500 సంవత్సరాల తర్వాత అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరగడం మంచి శుభపరిణామమన్నారు. జనవరి 22న ప్రతి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సంస్థ ప్రతినిధులు అరుగుల సత్యం, సుమిత్, భార్గవ్, శరత్ పాల్గొన్నారు.

శ్రీరాముడి జీవితం మానవాళికి ఆదర్శం



నిజామాబాద్ సిటీ: శ్రీరాముడి జీవితం మానవాళికి ఆదర్శం, అనుసరణీయమని ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత గ్రామ వికాస్ ప్రముఖ్ వేంపల్లి ప్రతాప్ అన్నారు. వినాయక్ నగర్, ఎల్లమ్మగుట్టలోని మున్నూరుకాపు కల్యాణ మండపంలో ఆర్‌ఎస్‌ఎస్ ఉపనగరాల సంక్రాంతి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. శ్రీరాముడు తన జీవితంలో సర్వ మానవాళి పట్ల ఆదరణ, ప్రేమను ఆచరించి చూపాడన్నారు. సంస్థ ప్రతినిధులు పోతుగంటి దిగంబర రావు, శ్రీనివాస్, సుమిత్, వెంకటేష్, చంద్రశేఖర్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధసాయిరెడ్డికి నివాళి



నిజామాబాద్ సిటీ: ప్రఖ్యాత చరిత్రకారుడు సిద్ధసాయిరెడ్డికి ఇతిహాస సంకలన సమితి ఇందూరు సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం ఇతిహాస సంకలన సమితి ఇందూరు ఆధ్వర్యంలో సిద్ధసాయిరెడ్డి సంతాప సభ నిర్వహించారు.ఈసందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ..సాయిరెడ్డి నిజామాబాద్ జిల్లా చరిత్రపై విశేష పరిశోధనలు చేసి ఎన్నో పుస్తకాలు రచించారన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్, మోహన్‌దాస్, రాధా,సాయిబాబు, రిషి, రాజశ్రీ పాల్గొన్నారు.

దివ్యాంగులను మానవీయ కోణంలో గౌరవించాలి

బోధన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులను మానవీకోణంలో గౌరవించాలని వికలాంగుల హ క్కుల జాతీయ వేదిక మండల ప్రతినిధులు అన్నా రు. వేదిక రాష్ట్ర కమిటీ ముద్రించిన క్యాలెండర్‌ను పట్టణంలో నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని, నెలకు కనీసం రూ.10 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన దివ్యాంగులందరికీ ఇళ్ల స్థలాలు, సొంత స్థలాలు ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. చాలా మందికి సదరం మెడికల్ సర్టిఫికెట్లు లేక పింఛన్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేయాలని కోరారు. వేదిక మండల గౌరవ అధ్యక్షుడు యేశాల గంగాధర్ పాల్గొన్నారు.

జోరుగా పతంగుల విక్రయాలు

- నగరంలో ప్రతియేటా రూ.కోటి వరకు వ్యాపారం
- గుజరాత్, హైదరాబాద్ నుంచి దిగమతి



నగరంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద గాలిపటాలను కొనుగోలు చేస్తున్న యువకులు

నిజామాబాద్‌అర్బన్: సంక్రాంతి వచ్చిందంటే చాలు పతంగుల కోలాహలం ప్రారంభం అవుతుంది. పండుగ సందర్భంగా చిన్న పిల్లలే కాకుండా, యువకులు పెద్దవారు సైతం సరదాగా పతంగులు కొనుగోలు చేసి ఎగురవేస్తుంటారు. ఈక్రమంలో నగరంలో పతంగుల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రతియేటా పతంగుల విక్రయాల వ్యాపారం కోట్లలో జరుగుతుందని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు.

రూ.5 నుంచి మొదలు..

జిల్లా కేంద్రంలో పతంగులను సుమారు నలుగురు వ్యాపారులు పర్మినెంట్ విక్రయాల చేపడుతున్నారు. వీరు హైదరాబాద్, గుజరాత్ నుంచి ముడి సరుకును దిగుమతి చేసుకొని, ఇక్కడే తయారు చేస్తుంటారు. జిల్లా కేంద్రంలో గాంధీచౌక్ ప్రాంతం పతంగుల విక్రయలకు ప్రధాన కేంద్రం, ఇక్కడే 20 వరకు విక్రయ కేంద్రాలు ఉన్నాయి. అలాగే కంఠేశ్వర్, వినాయక్‌నగర్, అర్సపల్లి బస్టాండ్ ప్రాంతాల్లోనూ విక్రయలు జరుగుతున్నాయి. పతంగుల ధరలు రూ. 5నుంచి మొదలుకొని వందల రూపాయాల వరకు కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ఒక్కో దుకాణదారుడు సంక్రాంతి పండుగ వేళ సుమారు రూ.50వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందుతున్నారు. నగరంలో వివిధ రకాల పతంగులు అందుబాటులో ఉన్నాయి. చిన్న పిల్లలకు బొమ్మలతో కూడిన పతంగులు, వివిధ ఆకృతుల్లోనూ లభిస్తున్నాయి. పెద్ద పతంగులు కూడ విక్రయిస్తున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల పాటు పతంగుల విక్రయాలు జోరుగా కొనసాగుతాయి.



వివిధ రకాల గాలిపటాలు





నగరంలోని పతంగుల దుకాణాల వద్ద కొనుగోలుదారుల సందడి

అంబరాన్నంటిన భోగి వేడుకలు



నగరంలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీలో భోగిమంటలు వేస్తున్న ప్రజలు



నగరంలోని ఎమ్మెల్సీ కవిత క్యాంప్ కార్యాలయంలో..

డిచ్‌పల్లి/సిరికొండ/ఇందల్వాయి/నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో ఆదివారం భోగి పండుగ వేడుకలు అంబరాన్నంటాయి. ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో తెల్లవారుజామునే ప్రజలు భోగి మంటలు వేశారు. అలాగే మహిళలు, యువతులు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి వాటి మధ్యలో గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. యువకులు, చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ, సందడి చేశారు. పిండివంటలు తయారు చేసుకొని, కుటుంబసభ్యులు విందులు చేసుకున్నారు. అలాగే పలు ప్రాంతాల్లో చిన్నారులకు భోగి పండ్లు వేసి, వేడుకలను జరుపుకున్నారు. ధర్మారం(బి) గ్రామంలో చిట్టిపోతు నాగభూషణం, దంపతుల జ్ఞాపకార్థం చిట్టిపోతు అరుణ, హరిబాబు దంపతులు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు లూర్దు మాత చర్చి సోదరీమణులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి కీర్తన, రెండవ బహుమతి శ్వేత, మూడవ బహుమతి పుష్ప గెలుచుకున్నారు. డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లోగల శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో కమాండెంట్ రాంప్రకాష్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. అసిస్టెంట్ కమాండెంట్ కే.భాస్కర రావు, ఆర్‌ఐ లు, ఆర్‌ఎస్సైలు, సిబ్బంది, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. నగరంలోని ఎమ్మెల్సీ కవిత క్యాంప్ కార్యాలయం వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ దండు నీతూ కిరణ్, జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి రావు, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుధం లక్ష్మి, నాయకులు నరాల సుధాకర్, లక్ష్మీనారాయణ, అపర్ణ, శ్రీనివాస్, ఆర్య కుల్దీప్, మురళి, పులి జైపాల్, సాయిచరణ్, సాయినాథ్, గట్టు హరికృష్ణ, రాజన్న, సుకుమార్, శ్యామల సాయికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలోని బెటాలియన్‌లో..





ధర్మారం(బి) గ్రామంలో ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు.. నిజామాబాద్ నగరంలో..



సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో..





ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామంలో..



సిర్నాపల్లి గ్రామంలో..







సిరికొండలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు.. గాజుల్‌పేట్‌లో పతంగులు ఎగురవేస్తున్న యువకులు.. డిచ్‌పల్లిలో పిండివంటలు చేస్తున్న కుటుంబీకులు

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం





ఇందూరు తిరుమలలో కల్యాణం నిర్వహిస్తున్న పండితులు.. డిచ్‌పల్లి ఏడో బెటాలియన్‌లో..

డిచ్‌పల్లి/నిజామాబాద్ రూరల్/మోపాల్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని పలు వైష్ణవాలయాల్లో ఆదివారం శ్రీ గోదాదేవి-రంగనాథ స్వామి వారి కల్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కమాండెంట్ రాంప్రకాష్ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణవేడుకలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ధర్మారం(బి)లోని శ్రీదేవీ భూదేవీ సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో, సారంగపూర్‌లోని కోదండ రామాలయంలో, నగరంలోని పంచముఖి హనుమాన్ ఆలయాల్లో గోదారంగనాథుల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పంచముఖి హనుమాన్ ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని, అన్నదానం నిర్వహించారు. పెద్దోళ్ళ గంగారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. అలాగే మోపాల్ మండలంలోని ఇందూరు తిరుమలలో శోభాయమానంగా గోదాదేవి-రంగనాథుల కల్యాణం జరిగింది. సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్య కల్యాణాన్ని వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తి పాటలపై ప్రముఖ నిర్మాత, ఆలయ కమిటీ ఛైర్మన్ దిల్‌రాజు ఆడిపాడి చిందులేసారు. ఆలయ ధర్మకర్తలు నర్సింహా రెడ్డి దంపతులు, విజయ సింహారెడ్డి దంపతులు, దిల్ రాజు దంపతులు, నరాల సుధాకర్, నర్సారెడ్డి, రవిందర్ యాదవ్, లక్ష్మి, గంగారెడ్డి, సాయిలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మారం(బి) గ్రామంలోని శ్రీవారి ఆలయంలో..



సారంగాపూర్ గ్రామంలో..



నగరంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో..



నగరంలోని చక్రంగుడిలో..

నేడు అయ్యప్ప ఆలయంలో హోమం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం హోమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి రవీందర్ తెలిపారు. అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గణపతి హోమంతోపాటు అభిషేకం, నవగ్రహ పూజ, యజ్ఞ, హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అయ్యప్ప భక్తులతోపాటు పట్టణ వాసుల హాజరు కావాలని కోరారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	90	దోసకాయ	25	50
దొండకాయ	45	60	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	30	70	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	80	గోబిపువ్వు	40	60
వంకాయ	60	90	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,250	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	59,230		

- నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గుంటూరుకారం -10.25,1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	నా సామిరంగ(తెలుగు)-10.20,1.25 హనుమాన్(తెలుగు)-7.20 సైంధవ్(తెలుగు)-10.35
స్క్రీన్-3	హనుమాన్(తెలుగు)-10.30, 4.20 సైంధవ్(తెలుగు)- 1.35,7.35 నా సామిరంగ(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గుంటూరుకారం-9.20,12.40, 4.00,7.20,10.40
స్క్రీన్-2	హనుమాన్(తెలుగు)-9.00,12.20, 3.40,7.00,10.20
స్క్రీన్-3	నా సామిరంగ(తెలుగు)-9.50 సలార్(తెలుగు)-1.00 సైంధవ్(తెలుగు)-4.35,7.35, 10.35
స్క్రీన్-4	మేరీకిస్మస్(తెలుగు)-10.00
	నా సామిరంగ -1.05,4.15,7.15,10.25
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	నా సామిరంగ(తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	సైంధవ్(తెలుగు)

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



రుద్రూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు



విజేతలతో విద్యానగర్ కాలనీ కమిటీ సభ్యులు

కమ్మర్‌పల్లి/రుద్రూర్/పెర్కిట్(ఆర్మూర్): సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులు పోటాపోటీగా రంగులతో ముగ్గులు వే శారు. కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాదేవస్వామి ఆలయం ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించగా, ప్రథమ బహుమతిని సీహెచ్ మాధవి, ద్వి తీయ బహుమతిని ఆర్ వనిత, తృతీయ బహుతిని ఎం శ్రీనిధి కైవసం చేసుకున్నారు. తర్వాతి స్థానాల్లో నిలిచిన సంజన, అనన్యకు వీడీసీ సభ్యు లు బహుమతులు అందజేశారు. వీడీసీ అధ్యక్షుడు కొమ్ముల రజనీకాంత్, కార్యదర్శి కుందారం శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులు రాజుల చిన్నబాలయ్య, కోశాధికారి రాధారపు నర్సయ్య, నాయకులు ఏనుగు రాజేశ్వర్, నోముల నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన శృతి, లావణ్య, శ్రీలతకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధరప్ప, కోశాధికారి లక్ష్మణ్, మహిళా సంఘం సభ్యు లు సునీల, వీరమణి, నాగమణి, లక్ష్మి, స్వప్న, శిరీష తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రీమియర్ గంగారెడ్డి, డమాకంర్ శ్రీనివాస్, కోటగిరి నర్స య్య, పాలాస లక్ష్మణ్, రఘుపతి, ధర్మపురి, సదానందం, గంగామోహన్, రాజా, గాయత్రి, విజయ, రాజ సులోచన, కవిత, నవనీత, విజయభారతి, వాహిని, అరుంధతి పాల్గొన్నారు.